DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, సెప్టెంబర్ 19, 2025

## కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



- రైతులతో రాస్తారోకో నిర్వహించిన ఆదివాసీ నవనిర్మాణ సేన
- రైతులు చనిపోతే కేటిఆర్ కు కన్నీళ్లు ఎందుకు రాలేదు
- ప్రశ్నించిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి
- కలెక్టర్ జోలికి వస్తే బీఆర్ ఎస్ ని ఏజెన్సీలో రెడ్ బుక్ లో పెడతాం అని హెచ్చరిక
- కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం..
- కలెక్టర్ చిత్ర పటానికి పాలాభిషేకం..

4 లో



# మత్తుతో.. జీవితం చిత్తు

### గంజాయికి బానిసగా యువత

### మారు పేర్లతో జోరుగా దందా

- బాధితుల్లో విద్యార్థులే అధికం
- యథేచ్ఛగా లభ్యమవుతున్న గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు
- యువత, విద్యార్థులే లక్ష్యంగా గంజాయి ముఠాల విక్రయం
- ఒకప్పుడు మెట్రో సిటీలకే పరిమితం
- నేడు జిల్లా కేంద్రాలకు పాకిన వైనం

మత్తుతో.. జోవితం చిత్తు గంజాయి మత్తు వారి జీవితంలో చీకటిని నింపుతున్నది. అంతేకాకుండా మత్తులో లైంగికదాడులు, హత్యలు, దారిదోపిడీలే కాకుండా చివరకు ఆత్మహత్యలకు సైతం పాల్పడే స్థితికి చేరుకుంటున్నారు. యువత లక్ష్యాన్ని మరచి మత్తులో జోగుతున్నారు. సులువుగా సంపాదించేందుకు మత్తు పదార్థాల విక్రేతలుగా మారుతున్నారు. సరదాగా ప్రారంభమైన అలవాటు వ్యసనంగా మారుతోంది. గంజాయి మత్తుకు అలవాటు పడి నేరాలకు తెగబడుతున్నారు. ఇటీవల జరుగుతున్న చాలా నేరాలకు ఈ మత్తే ప్రధాన కారణం. ఈ మత్తులోనే యువత గొడవలు, కొట్లాటలకు ఎగబడుతున్నారు. వీటిని అరికట్టాల్సిన పోలీసుల్లో కొందరు ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో విజయవాడలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యాలయాల్లోకి సైతం ఈ విషపు మత్తు ప్రవేశించింది. నగరాల నుంచి పట్టణాలకు.. పట్టణాల నుంచి పల్లెలకు సైతం గంజాయి మత్తు చేరి ఎందరో కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నది.

ఖమ్మం, డిడి9 వార్త

2 లో



## యువతకు ఉపాధి కల్పించాలి

- భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ బూడిద తరలింపులో గిరిజన యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశం
- బీటీపీఎస్ అధికారులతో ప్రత్యేక సమావేశం

5 లో

## ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు

- ఆపరేషన్ చేయూతకు మంచి ఫలితాలు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ఆదివాసి ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం

6 లో




## వివాహిత అనుమానాస్పద మృతి

- భర్తపై తండ్రి ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు
- దర్యాప్తు చేపట్టాం : ఎస్సై మేడా ప్రసాద్

6 లో



# మత్తుతో.. జీవితం చిత్తు

## గంజాయికి బానిసగా యువత

### మారు పేర్లతో జోరుగా దందా

- బాధితుల్లో విద్యార్థులే అధికం
- యథేచ్ఛగా లభ్యమవుతున్న గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు
- యువత, విద్యార్థులే లక్ష్యంగా గంజాయి ముఠాల విక్రయం
- ఒకప్పుడు మెట్రో సిటీలకే పరిమితం
- నేడు జిల్లా కేంద్రాలకు పాకిన వైనం

**మత్తుతో.. జీవితం చిత్తు గంజాయి మత్తు వారి జీవితంలో చీకటిని నింపుతున్నది. అంతేకాకుండా మత్తులో లైంగికదాడులు, హత్యలు, దారిదోపిడీలే కాకుండా చివరకు ఆత్మహత్యలకు సైతం పాల్పడే స్థితికి చేరుకుంటున్నారు. యువత లక్ష్యాన్ని మరచి మత్తులో జోగుతున్నారు. సులువుగా సంపాదించేందుకు మత్తు పదార్థాల విక్రేతలుగా మారుతున్నారు. సరదాగా ప్రారంభమైన అలవాటు వ్యసనంగా మారుతోంది. గంజాయి మత్తుకు అలవాటు పడి నేరాలకు తెగబడుతున్నారు. ఇటీవల జరుగుతున్న చాలా నేరాలకు ఈ మత్తే ప్రధాన కారణం. ఈ మత్తులోనే యువత గొడవలు, కొట్లాటలకు ఎగబడుతున్నారు. వీటిని అరికట్టాల్సిన పోలీసుల్లో కొందరు ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో విజయ వాడలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యాలయాల్లోకి సైతం ఈ విషపు మత్తు ప్రవేశించింది. నగరాల నుంచి పట్టణాలకు.. పట్టణాల నుంచి పల్లెలకు సైతం గంజాయి మత్తు చేరి ఎందరో కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నది.**

**ఖమ్మం, డిడి9 వార్త**

### యువత, విద్యార్థులే లక్ష్యంగా..

గంజాయి మత్తులో యువత పక్కదారి పట్టడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నది. యువత, విద్యార్థులే లక్ష్యంగా గంజాయి ముఠాలు రెచ్చిపోతు న్నాయి. పుట్టిన రోజులు, ఇతర పార్టీలు చేసుకునే ఇంజినీరింగ్ విద్యార్థులకు నేరుగా గంజా యి, ఇతర మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నారు. దీంతో వారు దానికి బానిసై తమ బంగారు భవిష్యత్తుతోపాటు తల్లిదండ్రుల ఆశలను కూడా నీరుగా ర్చుతున్నారు. డ్రగ్స్ మత్తులో ఇంట్లోని వారిని ఇబ్బందులకు గురి చేయడంతోపాటు ఘర్షణకు దిగుతున్నారు.



మత్తు పదార్థాలతో యువత పెడదోవ పడుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత కోసం సుదూర ప్రాంతాల్లో కార్పొరేట్ కళాశాలల్లో డబ్బులు వెచ్చించి చదివిస్తున్నా కొందరు మాదకద్రవ్యాలకు అలవా టుపడి జీవితాలను నాశనం చేసుకుం టున్నారు. తల్లిదండ్రుల కల సాకారం కాకముందే కొందరు తమ పిల్లల భవిష్యత కళ్లముందు చూస్తూ కుమిలి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మాద కద్రవ్యాలు సరఫరా చేసే ముఠాలను అరికట్టలేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు. ముఖ్యంగా 15నుంచి 25ఏళ్ల యువతనే టార్గెట్ చేస్తూ మత్తుపదార్థాలు విక్రయి స్తున్నారు. మొదటి దశలోనే కనుగొని తమ పిల్లలను కొందరు తల్లిదండ్రులు మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొన్నేళ్ల క్రితం మెట్రో సిటీలకే పరిమి తమైన ఈ మాదకద్రవ్యాలు ప్రస్తుతం జిల్లా కేంద్రాలకు పాకాయి. గంజాయి, కొకైన వంటి మాదకద్రవ్యాలు తరచూ జిల్లా కేంద్రాల్లో అక్కడక్కడా పట్టుబడు తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా ఇటీవల సిగరెట్లలో మత్తు పదార్థాలు పెట్టి విక్రయించడం కొత్త ట్రెండ్ గా మారింది. ప్రస్తుతం ఆడ, మగ అనే తేడా లేకుండా గంజాయికి అలవాటుప డినట్లు తెలుస్తోంది.

### రాత్రి వేళలో రవాణా..

కొంతమంది యువకులు మత్తులో చిత్తవుతున్నారు. రాత్రి అయ్యిందంటే చాలు ఇద్దరు ముగ్గురు గుమిగూడి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు తాగుతూ కిక్కులో తేలుతున్నారు. ఏది దొరకని సమయంలో కిక్కు కోసం దారులు వెతుకుతున్నారు. సైల్ ట్యూబ్ కు వేసే గమ్ ను ఓ కవర్లో పెట్టుకుని పీల్చుతున్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు పకడ్బందీ నిఘా పెట్టిన.. కేసులు నమోదు చేసిన పరిస్థితి మారడం లేదు. జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సులభంగానే వస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. రాత్రి సమయంలో బైకులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల్లో గంజాయి తీసుకొస్తూ.. ఇక్కడి యువతకు విక్రయి స్తున్నట్లు సమాచారం. విచ్చలవిడిగా లభ్యం అవుతుండటంతో మత్తులో తూలుతూ కొందరు అర్ధరాత్రి సమయంలో నానా హంగామా సృష్టిస్తుండగా, ఇంకొందరు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. మరికొందరు దొంగతనాలకు పాల్పడు తున్నారు.

### నివారణ మార్గాలు...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరిక ట్టేందుకు విస్తృతమైన దాడులు చేస్తే విక్రయాలను నిరోధించొచ్చు. పోలీస్ వ్యవస్థ పటిష్టంగా వ్యవహరిస్తే మాదక ద్రవ్యాలను అరికట్టవచ్చు. వైద్య, ఆరోగ్యశాఖ మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై తరచూ విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తుండాలి. న్యాయశాఖ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ లు ఇస్తూ శిక్షలు తీవ్రతరం చేయాలి.

### మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలు

యువత మాదకద్రవ్యాలు సేవించడంతో గుండె, మెదడు, నరాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మతిమ రుపుతో చదువుకోలేక, చదివింది గుర్తుంచుకోలేరు. రాత్రివేళల్లో త్వరగా నిద్రపోకపోవడం, నిద్రలేకుండాతోంది.

# పిడిఎస్యూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**కొత్తగూడెం, సెప్టెంబర్ 18 (డిడి9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఉర్దూగర్ ఫంక్షన్ హాల్‌లో సెప్టెంబర్ 16, 17 తేదీలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా 3వమహాసభలు ఉత్సాహభరితంగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహించబడ్డాయి. మొదటి రోజు విద్యార్థుల ప్రదర్శన శక్తివంతంగా సాగగా, రెండవ రోజు ప్రతినిధుల సభలో గత మహాసభ నుండి చేపట్టిన ఉద్యమాలు, భవిష్యత్ కార్యాచరణపై విశ్లేషణ, చర్చలు జరిగాయి. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సాంబ ఈ సందర్భంగా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు.నూతన జిల్లా కార్యవర్గం: వి.విజయ్ (జిల్లాఅధ్యక్షుడు), రాజేశ్వరి(జిల్లా ఉపాధ్యక్షురాలు),జె. గణేష్ (జిల్లా ప్రధాన కార్యదర్శి),డి. అరుణ్ (జిల్లా సహాయ కార్యదర్శి),పల్లవి(కోశాధికారి). కార్యవర్గ సభ్యులు:ప్రశాంతి, దీపిక, లోకేష్, రాజేష్, సందీప్, సంతోష్, జీవన్, జంపన్న, దిలిప్, సాయి కిరణ్, కోఆప్షన్ (4),మొత్తం 19 మందితో కూడిన ఈ కొత్త కార్యవర్గం ఎన్నుకోబడింది. సభలో పలు తీర్మానాలు రూపొందించి ఆమోదించబడ్డాయి.







# రోడ్లపై ఇసుక లారీలను నిలపకూడదు

- **చర్ల - వెంకటాపురం ప్రధాన రహదారిపై సిపిఎం శ్రేణుల బైఠాయింపు.**
- **నేడు పోలీస్ స్టేషన్లో ఇసుక కాంట్రాక్టులతో చర్చలు. గ్యానం వాసు. మండల కార్యదర్శి.**

**సెప్టెంబర్..18 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు**

వెంకటాపురం చర్ల ప్రధాన రహదారిపై ఇసుక లారీలను నిలపకూడదని, సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసమై,ఆర్టీసీ బస్సులు రాకపోకలు లేక ఒకవైపు ప్రయాణికులు, విద్యార్థులు ఉద్యోగులు నానా అవస్థలు పడుతుంటే, ధ్వంసమైన రోడ్లపై ఇసుక లారీలను నిలిపి ఇసుక కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా రోడ్లపైనే ఇసుక లారీలను లోడింగ్ చేస్తున్నారని ఆరోపించారు. దీంతో మూలిగే నక్కపై తాటి పండు పడినట్లుగా ఉందని అన్నారు.అసలే రోడ్లు బాగా లేక ఆర్టీసీ బస్సులు పూర్తిస్థాయిలో నడపడం లేదని, రోడ్లపై ఇసుక లారీలను లోడింగ్ చేయడం వల్ల ప్రతి రోజూ ట్రాఫిక్ సమస్యలను ప్రయాణికులు, విద్యార్థులు ,ఉద్యోగులు, తీవ్రంగా ఎదుర్కొంటున్నారని, ఇసుక లారీల వల్ల 30 కిలోమీటర్ల ప్రయాణం మూడు నుండి నాలుగు గంటలు పడుతుందని ఆరోపించారు. ప్రజలు రోజువారి పనుల నిమిత్తం తమ గమ్యస్థానాన్ని చేరుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలో ఏటూరు నాగారం ఏఎస్పీ, వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దృష్టికి సమస్య తీవ్రతను పార్టీ తీసుకువెళ్లిందన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ టిఎస్ఎండిసి పిఓ తో మాట్లాడారు. ఈ సమస్య పరిష్కారానికి నేడు పోలీస్ స్టేషన్లో ఇసుక కాంట్రాక్టర్లు టిఎస్ఎఫ్డిసిపిఓ పార్టీ ప్రతినిధులతో మాట్లాడి సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు, మండల నాయకులు కుమ్మరి శ్రీను,కట్ల నరసింహాచారి,కోగిల మాణిక్యం,గొంది రమణయ్య, కోగిల ముతేష్, సంజీవ, కుర్సం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఖండన..

**వెంకటాపురం సెప్టెంబర్ 18.డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు)**

ములుగు జిల్లా కలెక్టర్ పై టిఆర్ఎస్ నేత గుడవర్తి నరసింహమూర్తి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు..

వెంకటాపురం ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ గిరిజన రైతులకు పంట నష్టపరిహార ఇప్పించి న్యాయం చేసిన జిల్లా కలెక్టర్ ను విమర్శించే స్థాయి నరసింహమూర్తికి లేదన్నారు. సింజంట కంపెనీ మొక్కజొన్న నకిలీ విత్తనాలతో 900 మంది రైతులను నష్టపరిచి కంపెనీ నుండి వచ్చే కోట్ల రూపాయల పరిహారాన్ని స్వాహా చేయడాని రైతాంగం మర్చిపోలేదన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే కలెక్టర్పై చర్యలు తీసుకుంటానని నర్సింమూర్తి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ చిదేంమోహన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా నేతలు మన్యం సునీల్ బాలసాని వేణు, మద్దుకూరి ప్రసాద్, జల్లిగింపల కళాధర్, యూత్ ప్రెసిడెంట్ చిట్టెం సాయి. విక్రమ్ ,సీతాదేవి పుష్పలత తదితరులు పాల్గొన్నారు..



# కలెక్టర్ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

- **తీవ్రంగా ఖండించిన వాజేడు కాంగ్రెస్ పార్టీ**

**డిడి9వార్త వాజేడు సెప్టెంబర్18:**

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పై టిఆర్ఎస్ పార్టీ నాయకుడు సింజంట కంపెనీ మొక్కజొన్న ఏజెంట్ అయిన గూడవర్తి నరసింహర్తి అనే వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని దీనిని వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు అన్నారు. మొక్కజొన్న ఏజెంట్ గా ఉండి ఏజెన్సీ ప్రాంత రైతులకు నకిలీ మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి తీవ్రంగా నష్టానికి గురి చేస్తే రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంత్రి సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ నిలబడి ఐదు మండలాలలోని 671 మంది రైతుల న్యాయం చేసినందుకు కక్షగట్టి ములుగు జిల్లా కలెక్టర్ పై టిఆర్ఎస్ నాయకుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఏనాడు కూడా రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేంత వరకు విశ్రమించకుండా పనిచేసిన ప్రభుత్వం గానీ కలెక్టర్ గానీ లేదని మొక్కజొన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం ఇప్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అదే విధంగా ములుగు జిల్లాను అభివృద్ధి దిశగా నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ దివాకర్ పై కక్షగట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో గూడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ తనకున్న యావదు ఆస్తి అమ్ముకోనైన టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తాను టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ములుగు జిల్లా కలెక్టర్ పై కక్ష సాధింపు చర్యలు చేపట్టాలని ఆయన పేరును డైరీలో రెడ్ అక్షరాలతో మన పార్టీ రాసుకోవాలని వ్యాఖ్యానించడం సరైన పద్ధతి కాదని తీవ్రంగా ఖండించారు. ఇకనైనా మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులు ఇలాంటి ఏజెంట్లను పెట్టుకుని రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి మొక్కజొన్న వ్యవసాయం కొనసాగించాలి తప్ప నకిలీ విత్తనాలు సరఫరా చేసి ఏజెంట్లకు వత్తాసు పలికితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల వాసు సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల సంజీవ చెన్నం ఎల్లయ్య చెన్నం రామ్మూర్తి కాళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.









# కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి...

- **రైతులతో రాస్తారోకో నిర్వహించిన ఆదివాసీ నవనిర్మాణ సేన**
- **రైతులు చనిపోతే కేటీఆర్ కు కన్నీళ్లు ఎందుకు రాలేదు**
- **ప్రశ్నించిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి**
- **కలెక్టర్ జోలికి వస్తే బీఆర్ ఎస్ ని ఏజెన్సీలో రెడ్ బుక్ లో పెడతాం అని హెచ్చరిక**
- **కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం.. కలెక్టర్ చిత్ర పటానికి పాలాభిషేకం..**

డీడీ 9 వార్త సెప్టెంబర్ 18,వెంకటాపురం -

బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల చేత మోస పోయి నష్టపోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పిస్తే కలెక్టర్ ని పింక్ బుక్ లో పెడతావా అని కేటీఆర్ పైన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏజెన్సీ ఆదివాసీ రైతులకు, ప్రజలకు న్యాయం చేసే అధికారుల పైన ఇలాంటి దుర్మార్గపు పనులకు ఒడి కడతారా.. అధికారం పోయినా మార్పు రాలేదా అని కొర్స నర్సింహా మూర్తి విమర్శించారు. కలెక్టర్ పైన అనుషిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల కే టి ఆర్, గుదవర్తి నర్సింహా మూర్తి కి వ్యతిరేకం గా గురువారం ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో రైతులు, ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి, గంట సేపు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రాజకీయ విమర్శలు అధికార ప్రతిపక్ష పార్టీల పైన చేసుకోండి మాకేం ఇబ్బంది లేదన్నారు. కానీ చేసే దివాకరా టి ఎస్ లాంటి అధికారుల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సూచించారు. ప్రజలు అధికారం ఇస్తే అధికారుల పైన కక్ష కట్టడం దిక్కుమాలిన చర్య అన్నారు. బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలను అడ్డు పెట్టుకొని ఏజెన్సీ రైతులను ఆర్థికంగా దోపిడి చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించి రైతుల ఆత్మహత్యలకు కారణం అయిన దళారీ మాటలు మీకు కన్నీళ్లు తెప్పించాయా అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కే టి ఆర్ పైన కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. బహుళజాతి కంపెనీల మోసాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డ ఆదివాసీ రైతుల విషయం లో మీకు ఎందుకు కన్నీళ్లు రాలేదని ఆయన బిఆర్ పార్టీని, కే టి ఆర్ ని నిలదీశారు. గుదవర్తి నర్సింహా మూర్తి ఏజెన్సీ రైతులను కోట్ల రూపాయలకు ముంచినందుకు కే టి ఆర్ అతని ముందు శిరస్సు వంచి నమస్కరించారా ప్రశ్నించారు. బాధ్యతా యుతమైన ప్రతి పక్ష పార్టీ హోదాలో ఉండి ప్రజల పక్షాన నిజాయితీ గా పని చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ పై ఇలాంటి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన హితువు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని తెలియజేసారు. ఆదివాసీ గూడెల్లో పాఠశాలలు, వైద్య సదుపాయం లేకపోతె కంటైనర్ పాఠశాలలు, కంటైనర్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేసి విద్యా వైద్య సదుపాయాలు అందిస్తున్న కలెక్టర్ ని ఏదైనా చేయాలనీ చుస్తే ప్రజలు మరోసారి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. ప్రజలు ఓడించినా ఇంకా మీకు బుద్ధి రాలేదా అని ఏద్దేవా చేసారు. అధికారం లో ఉన్నప్పుడు ఆదివాసీల పైన దమన కాండ కొనసాగించిన బి ఆర్ ఎస్ పార్టీ.. అధికారం పోయినా ఆదివాసీల పైన అక్కసు పోలేదని అన్నారు. ఆదివాసీల పక్షాన పని చేసిన కలెక్టర్లు బి డి శర్మ, ఎస్ ఆర్ శంకరణ్, విపి గౌతమ్, ప్రవీణ్ ప్రకాష్, గిరిధర్ , యోగితా రానా, దివ్య దేవరాజన్ లను ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ములుగు జిల్లా కలెక్టర్ గా వచ్చిన దివాకరా టి ఎస్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. యావదు ఆస్తిని పార్టీకి దారదత్తం చేస్తానని అంటున్న ఆర్గనైజర్ మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం కింద ఇస్తే బాగుంటుందని అన్నారు. 1/70 చట్టం వలస గిరిజనేతరులకు ఏజెన్సీ లో ఎటువంటి హక్కు ఇవ్వలేదని, వలస గిరిజనేతరులకు ఏజెన్సీ లో ఆస్తి హక్కు రద్దు అయిందని అన్నారు. ఆస్తి హక్కు రద్దు అయినప్పుడు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివి అని ఆయన ప్రశ్నించారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లాంఘించి వందల ఎకరాల భూములు కబ్జా చేసి బి ఆర్ ఎస్ కు దార దత్తం చేస్తే ఆదివాసీలు ఊరుకోరని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగడానికి కలెక్టర్ దివాకరా టి ఎస్ తో పాటు వ్యవసాయ మంత్రి తుమ్మల, జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా మంత్రి సీతక్క అని రైతులు తెలిపారు. కలెక్టర్ చిత్ర పటానికి రైతులు మహిళలు పాలాభిషేకం చేసారు. కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసారు. కే టి ఆర్ డౌన్, డౌన్ అని నినాదాలు చేసారు. కే టి ఆర్, గుడవర్తి నర్సింహా మూర్తి రైతులకు, కలెక్టర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, గుదవర్తిని తక్షణమే పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేసారు. గుదవర్తి యావదస్తీ పైన ఆస్తుల పైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినారు. జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, మండల అధ్యక్షులు ముర్రం రాజేష్, వాజేడు మండల అధ్యక్షులు మోడెం నాగరాజు, వాసం నారాయణ, ఇసుక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముర్రం రామలక్ష్మి, నాయకులు పద్మ, చిలకమ్మా, సుశీల, అపర్ణ, కాక రాజు, ఇర్ప బాబు రైతులు, ఆదివాసీ ఇసుక సహకార సంఘాల మహిళలు, ప్రజలు యువత పాల్గొన్నారు..

# ఆదివాసి సంక్షేమానికి ఐటిడిఏ కృషి

- **భద్రాచలంలో దిసోమ్ సంస్థ విద్యార్థుల పరిశీలన**

**భద్రాచలం, సెప్టెంబర్ 18 (డిడి 9 వార్త):**

దట్టమైన అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి నిరుపేద గిరిజన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రం దిసోమ్ సంస్థ తరపున వివిధ రాష్ట్రాలకు చెందిన 25 మంది యువ విద్యార్థులు గురువారం భద్రాచల ఐటిడిఏ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన మహిళల ఆర్థిక స్వావలంబన కోసం సబ్బులు, మిల్లెట్ బిస్కెట్లు, నాప్కిన్లు, న్యూట్రి బాస్కెట్, చిక్కి, దాల్ మిల్, బ్రిక్స్, డ్రైమిక్స్, ఇప్పపువ్వుల లడ్డు వంటి ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పై చదువుల కోసం ఆర్థిక సహాయం, ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల కోసం ఉద్దీపకం వర్క్ బుక్స్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలతో విద్యా ప్రమాణాలను పెంచుతున్నామని చెప్పారు. అలాగే వైటీసీ ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ కల్పిస్తున్నామన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణలో భాగంగా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేశామని, గోత్రాల ఆధారంగా "ఇలవేల్పుల గ్రంథం" రూపొందిస్తున్నామని తెలిపారు. దిసోమ్ సంస్థ స్థాపకుడు బిరేన్ భాటు మాట్లాడుతూ తమ విద్యార్థులు 15 నెలలపాటు దేశవ్యాప్తంగా పర్యటించి ప్రాంతీయ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తున్నారని, భద్రాచల ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటైన ట్రైబల్ మ్యూజియం అద్భుతమని, ఆదివాసి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నందుకు ప్రాజెక్టు అధికారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కేరళకు చెందిన గిరిజ మావిలన్, అస్సాంలోని మిజింగ్ నర్జరి, మహారాష్ట్రకు చెందిన మునిర్, ఆంధ్రప్రదేశ్ కి చెందిన శ్రీను సోడే, లెనిన్ సోడే, ఇండిజినెస్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ప్రతినిధి పాయం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.






# మాదకద్రవ్యం - జీవితం చింద్రం

**చర్ల, సెప్టెంబర్ 18 (డిడి 9 వార్త)**

ఈరోజు శాఖ గ్రంథాలయం, చర్ల నందు గ్రంథ పాలకుడు సిహెచ్.వంశీకృష్ణ సమక్షంలో మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సీఐ రాజు వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనం. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత కాలంలో యువత శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని రంగాలలో దూసుకెళ్తూ ప్రపంచ దేశాలతో పోటీపడి ముందుకు పరుగులు తీస్తుంటే మరి కొంతమంది యువత గంజాయి, హెరాయిన్, కొకైన్, నల్లమందు వంటి మత్తు పదార్థాల వెనుక పరుగులు తీస్తున్నారు. వీటికి అలవాటు పడి విద్యార్థులు, యువకులు వారి చదవులు వదలి సర్వస్వం కోల్పోతున్నారు. వీటికి బానిసలై యువత వారి భవిష్యత్తును వారే చేతులారా నాశనం చేసుకుంటున్నారు అని సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ఎస్సై కేశవ్ మాట్లాడుతూ' సే నో డ్రగ్స్' అనే నినాదాన్ని విద్యార్థులతో చెప్పించారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్ విద్యాలయం ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# యువతకు ఉపాధి కల్పించాలి

- **భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ బూడిద తరలింపులో గిరిజన యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి**
- **ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశం**
- **బీటీపీఎస్ అధికారులతో ప్రత్యేక సమావేశం**

**మణుగూరు, సెప్టెంబర్ 18, (డిడి9 వార్త):**

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) నుండి విడుదలయ్యే బూడిద తరలింపులో నిరుద్యోగ గిరిజన యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా సహాయం అందించాలని బీటీపీఎస్ అధికారులను కోరారు. గురువారం నాడు మణుగూరులోని తన ఛాంబర్‌లో బీటీపీఎస్ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ఈ విషయాలు స్పష్టం చేశారు. బీటీపీఎస్ కింద భూములు కోల్పోయిన దమ్మక్కపేట, సాంబయ్యగూడెం, సీతారాంపురం, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన గిరిజన యువతీ యువకులకు ఈ తరలింపు బాధ్యతలు అప్పగించాలని ఆయన సూచించారు. ఈ నాలుగు గ్రామాలలో మొత్తం ఆరు సొసైటీలు ఉన్నాయని, వాటిలో 355 మంది గిరిజన యువతీ యువకులు ఉన్నారని తెలిపారు. వీరికి బూడిద తరలింపు పనులు అప్పగించడం ద్వారా వారి జీవనోపాధికి గొప్ప సహాయం లభిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, బీటీపీఎస్‌లో గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఆయా గ్రామాలకు చెందిన కుటుంబాలకు ఇతర పనులు ఇవ్వడం ద్వారా వారికి అన్ని విధాలా సహాయ సౌకర్యాలు అందేలా చూడాలని ఆయన బీటీపీఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బీటీపీఎస్ సీఈ బిచ్చన్న, డీఈ మురళీకృష్ణ, ఎస్ఈ శ్రీనివాస్, శివచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 18 (డిడి 9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నేడు న్యూ ఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్, ప్రవాసీ భారతీయ కేంద్రం, మాల్చా వద్ద నిర్వహించిన "అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ మరియు బ్లాక్స్ ప్రోగ్రాం (ADP ABP 2.0) భవిష్యత్ దిశ" వర్క్‌షాప్ కమ్‌మీటింగ్‌లో పాల్గొన్నారు. NITI Aayog ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ప్లానింగ్ సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత మండల ప్రోగ్రామ్‌ల కింద ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, ప్రాథమిక సదుపాయాల రంగాల్లో సాధించిన పురోగతిని సమీక్షించారు. అభివృద్ధి సూచికలను సాధించడంలో ఎదురైన సవాళ్లు, భవిష్యత్ చర్యలపై కూడా విశ్లేషణాత్మక చర్చలు జరిగాయి.

రాష్ట్రాల ప్రాధాన్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఎదురయ్యే అడ్డంకులు, అవసరమైన నూతన విధానాలపై చర్చలు జరగగా, 2026 ఏప్రిల్ నుండి అమలులోకి రానున్న ADPABP 2.0 రూపకల్పనపై సుదీర్ఘంగా సమీక్ష జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమలవుతున్న ఆకాంక్షిత జిల్లా, ఆకాంక్షిత మండల ప్రోగ్రామ్‌ల అనుభవాలను పంచుకుని, రాబోయే దశల్లో జిల్లాకు అవసరమైన ప్రాధాన్యతా అంశాలను వివరించారు.




# ఆశ్రమ పాఠశాల హాస్టల్ ఉద్యోగుల సమ్మె




**చర్ల, ఉంజుపల్లి, సెప్టెంబర్ 18 (డిడి 9 వార్త)**

ఆశ్రమ పాఠశాల హాస్టల్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయండి. ఆశ్రమ పాఠశాల హాస్టల్ ఉద్యోగుల దీక్ష కు సంగిభావం తెలిపిన CPI( ML )న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ ఆశ్రమ పాఠశాల హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని గత 7 రోజులు గా దీక్ష లు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్అన్నారు. ఈ రోజు చర్ల మండలం ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాల ఎదుట ఆశ్రమ హాస్టల్ కార్మికుల కు సంగీభావం తెలిపారు ముసలి సతీష్ మాట్లాడుతూ ఆశ్రమ హాస్టల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం లో ప్రభుత్వం విఫలం అయింది అని, కార్మికుల కు ఉద్యోగ భద్రత కల్పించాలని, డిఏ, పియఫ్ లు పెరుగుతున్న మార్కెట్ రేట్లకు తగినవిధంగా జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేకుంటే ఆశ్రమ కార్మికులతో కలిసి ఉద్యమంను ఉధృతం చేసి మంత్రులను అడ్డుకుంటామని తెలిపారు. 64 జీవోని రద్దుచేసి పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలను చెల్లించాలని మరియు పెండింగ్ లో ఉన్న వేతనాలు కూడా తక్షణమే చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ సమస్యను పరిష్కరించి విద్యార్థులు ,ఉపాధ్యాయులకు సమస్యలు రాకుండా డైలీ వేజ్ వర్కర్ల న్యాయపరమైన డిమాండ్స్ పరిష్కరించాలని సమ్మె విరమింపజేయాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సమస్యలు కూడా పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి

- **భర్తపై తండ్రి ఫిర్యాదు**

**సారపాక, సెప్టెంబర్ 18 (డిడి9 వార్త) :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక పంచాయతీ పరిధిలో వివాహిత అనుమానాస్పద మృతి సంచలనం రేపింది.

వివరాల్లోకి వెళ్తే, పింగళి శ్రీనివాస్-నవ్యశ్రీ దంపతులు గత పది సంవత్సరాలుగా మసీదు ఏరియాలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ ఐటీసీలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు.

మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో భార్య నవ్యశ్రీ (28) అనారోగ్యానికి గురైందని, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్లు ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే బుధవారం ఉదయం భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చేరుకున్న తల్లిదండ్రులు, కూతురు మృతిచెందినట్టు వైద్యుల ద్వారా నిర్ధారణ చేసుకున్నారు.

దీంతో మృతురాలి తండ్రి కత్తి తిరుపతయ్య, తన కూతురి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్‌పై బూర్గంపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టామని ఎస్సై మేడా ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం మృతదేహాన్ని భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించారు.

# ఆర్చరీ సెలక్షన్లో భద్రాచలం డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయకేతనం

**భద్రాచలం, సెప్టెంబర్ 18 (డిడి 9 వార్త):**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ సెలక్షన్లలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆర్చరీ విభాగంలో నిర్వహించిన ఎంపికల్లో బిఎ రెండో సంవత్సరం విద్యార్థి ఆనంద్ మొదటి స్థానం, బిఎ మొదటి సంవత్సరం విద్యార్థి అశ్విత్ నాలుగో స్థానాన్ని దక్కించుకున్నారు.

ఈ విజయంతో వీరిద్దరూ అక్టోబర్ 13 నుండి 17 వరకు పంజాబ్‌లోని గురుకాశీ విశ్వవిద్యాలయంలో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీ ఆర్చరీ పోటీలకు అర్హత సాధించారు.

విద్యార్థుల విజయంపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. జాన్ మిల్టన్ హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు






# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

- **సిపిఐఎం నేతలు**

**భద్రాచలం, సెప్టెంబర్ 18 (డిడి9 వార్త):**

భూమి కోసం, భుక్తి కోసం, చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను సిపిఐఎం తీవ్రంగా తప్పుబట్టింది. స్థానిక అశోక్‌నగర్ కొత్తకాలనీ 14వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో మాట్లాడిన సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి "సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే" అని స్పష్టం చేశారు.

1951 వరకు సాగిన ఆ పోరాటంలో సుమారు 4,000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలు అర్పించగా, దాని ఫలితంగా పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచడం జరిగిందని గుర్తుచేశారు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి నాయకుల ఆధ్వర్యంలో సాగిన ఆ పోరాటం మతాల మధ్య యుద్ధమని బీజేపీ చెబుతుండడం దారుణమని ఆయన విమర్శించారు.

ఈ సందర్భంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ, "ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల తీరును ప్రతిఘటించడం, ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించడం సాయుధ పోరాట అమరులకు ఇచ్చే నిజమైన నివాళి" అన్నారు. దొడ్డి కొమరయ్య నుండి చిట్యాల ఐలమ్మ వరకు అమరులైన యోధుల వీరోచిత పోరాట స్ఫూర్తి ప్రజల్లో నిలిచి ఉందని ఆయన అన్నారు.

బీజేపీ విమోచన దినం, విద్రోహ దినం పేర్లతో చరిత్రను వక్రీకరిస్తూ మతాల మధ్య చిచ్చులు పెడుతోందని గడ్డం స్వామి విమర్శించారు. ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐఎం నాయకులు పారెల్లి సంతోష్‌కుమార్, గోవర్ధన ఝాన్సీ, ఎర్రంశెట్టి పూర్ణిమ, డివైఎఫ్ఐ నాయకులు సతీష్‌బాబు, చెన్నూరి వెంకటరమణ, భవాని, రాము, జానకమ్మ, లక్ష్మీ, కన్నమ్మ, హైమావతి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు

- **ఆపరేషన్ చేయూతకు మంచి ఫలితాలు**
- **ఆదివాసి ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం**
- **సత్ఫలితాలు ఇచ్చిన చైతన్య కార్యక్రమాలు**
- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 18 (డీడీ9 వార్త ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 6 మంది మావోయిస్టులు గురువారం జిల్లా ఎస్పీ గారి ఎదుట లొంగిపోయారు.

పోలీసులు మరియు 81, 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపడుతున్న చైతన్య కార్యక్రమాల ద్వారా ప్రేరేపితులైన వీరు, ప్రభుత్వ పునరావాస పథకాలు మరియు కల్పించే సౌకర్యాల గురించి తెలుసుకుని, ఇకపై నక్సలిజాన్ని విడనాడి కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుత జీవితం గడపాలని నిర్ణయించారు. లొంగినవారిలో 2 మంది ఏసీఎంఎస్ సభ్యులు, 1 పార్టీ సభ్యుడు, 4 మిలీషియా సభ్యులు ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

జనవరి 2025 నుంచి ఇప్పటి వరకు మొత్తం 205 మంది వివిధ స్థాయిల్లోని మావోయిస్టులు ఈ కార్యక్రమం ద్వారా లొంగి పునరావాస సదుపాయాలు పొందారని పోలీసులు వెల్లడించారు. అందులో 4 మంది డివిసీఎంఎస్, 22 ఏసీఎంఎస్, 41 పార్టీ సభ్యులు, 120 మిలీషియా సభ్యులు, 35 ఆర్పీసీ, 47 డిఏకేఎంఎస్/కేఎంఎంఎస్, 30 సిఎన్ఎమ్, 21 జిఆర్‌డి సభ్యులు ఉన్నారు.

ఇటీవల సెప్టెంబర్ 13న మావోయిస్టు కేంద్ర కమిటీ మహిళా నాయకురాలు పోతుల పద్మావతి అలియాస్ కల్పన/మైనక్క/సుజాతక్క రాష్ట్ర డీజీపీ ముందు లొంగిపోయిన విషయం తెలిసిందే. ఆమెకు ప్రభుత్వం అప్పుడే 25 లక్షల రూపాయలు పునరావాస నిధిగా మంజూరు చేసింది.

ప్రజల సంక్షేమం కోసం రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలను గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆదివాసీలు మావోయిస్టులకు భయంతోనో, నమ్మకంతోనో సహకరించడం ఆపి, అభివృద్ధి వైపు ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు.

